# గ్లోబల్ ఎయిడ్ టైమ్స్
# Global AID Times

సామాజిక సేవ కోసం ఏర్పాటైన ఈ పత్రికలో ప్రకటనలు ఇచ్చేందుకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, విద్యకు సంబంధించిన సమాచారం ఇవ్వాలన్న సంప్రదించగలరు. ఈ పత్రికలో విశిష్ట వ్యక్తులతోపాటు, సాధారణ వ్యక్తులు రాసే కథనాలు మాకు పంపితే ప్రచురిస్తాం. ప్రత్యేక అవసరాలు వ్యక్తులు తమ సమస్యలను అధికారులకు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళేందుకు మా పత్రిక సహకరిస్తుంది. మరింత సమాచారానికి, సలహాలకు, సూచనలకు



అడ్రసు : గ్లోబల్ ఎయిడ్, ప్లాట్ నెం. 26, సెక్టార్ - 8, ఎమ్.వి.పి. కోలని, విశాఖపట్నం - 17.

ఫోన్ : 90526 27070, 90524 27070



ప్రత్యేక మాస పత్రిక | 2015 | ప్రారంభోత్సవ సంచిక-1


# వికలాంగులకు ప్రభుత్వం అండ

## - ముఖ్యమంత్రి చంద్రబాబు



- రాజమండ్రిలో వికలాంగుల దినోత్సవ సభ
- ముఖ్య అతిధిగా పాల్గొన్న సి.ఎం. చంద్రబాబు
- వికలాంగుల సంస్థ చైర్మన్‌గా వికలాంగుడైన కోటీశ్వరరావు

**హైదరాబాద్ :** వికలాంగులకు ప్రభుత్వపు అండ పుష్కలంగా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమండ్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. వికలాంగుల పట్ల సమాజంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వికలాంగులకు రూ.1500 పింఛను మన రాష్ట్రంలో తమ ప్రభుత్వం అంది స్తోందన్నారు. వికలాంగుల్లో మానసిక స్థైర్యం నింపితే వారు ఏదైనా సాధించగలరన్నారు. వికలాంగులకు ఉపాధి అవకాశాలు పెంచే దిశలో ప్రభుత్వం ఉందన్నారు. వికలాంగుల సంస్థ చైర్మన్‌గా వికలాంగుడైన కోటీశ్వరరావును నియమించనున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, రాజమండ్రి ఎంపి మురళీమోహన్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలకై ప్రత్యేక నోటిఫికేషన్... కలెక్టర్ యువరాజ్




- త్వరలో వికలాంగుల ఉపాధికై ప్రత్యేక నోటిఫికేషన్
- ముఖ్య అతిధిగా కలెక్టర్ యువరాజ్, ఎమ్మెల్యేలు, అధికారులు

**మీడియ కో-ఆర్డినేటర్:** వికలాంగుల ఉపాధి అవకాశాలు పెరిగేందుకు త్వరలో ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.యువరాజ్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం ఉదయం ఆంధ్రా






యూనివర్శిటీ అంబేద్కర్ అసెంబ్లీ హాలులో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎన్.యువరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసేందుకు కాస్త సమయం పడుతుందన్నారు. కోర్టులో కేసు పెండింగ్ ఉండడమే ఆలస్యానికి కారణమన్నారు. వికలాంగులు, **(తరువాయి 3వ పేజిలో)**

# సహాయ సహకారాలు అందిస్తాం... వి.సి.

**ఏ.యు. :** ప్రత్యేక అవసరాలు కల్గిన వ్యక్తులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఏయూ విసి జి.ఎస్.ఎన్.రాజు అన్నారు. ఏయూ గ్రంథాలయంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏయూ విసి జి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కల్గిన వ్యక్తులకు వర్సిటీ పరంగా ఆదుకుంటామన్నారు. తమ లోపాన్ని మరిచి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు మానసిక స్థైర్యంతో ముందుకు నడవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే గ్రంథాలయంలో వీరికి అవసరమైన వీల్‌ఛైర్‌లు, కంప్యూటర్లు ఏర్పాటు చేశామన్నారు. త్వరలో మరిన్ని వసతులు



కల్పిస్తామన్నారు. ప్రత్యేక అవసరాలు కల్గిన విద్యార్థుల కోసం వివిధ క్రీడాంశాలతో పోటీలు నిర్వహించి ఏయూ తరపున బహుమతులు అందిస్తామన్నారు. సాధారణ విద్యార్థులకు పోటీగా వీరిని తీర్చిదిద్దడమే వర్సిటీ లక్ష్యమన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య ఇ.ఎ.నారాయణ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కల్గిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వర్సిటీ వారికి తోడ్పాటుని స్తోందన్నారు. ఇతర విద్యార్థులు వీరికి అండగా నిలవాలన్నారు. ఏయు రిజిస్ట్రార్ ఆచార్య కె.రామ్మోహన్ రావు మాట్లాడుతూ వైకల్యం మరిచి ముందుకు దూసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య కె.గాయిత్రీ దేవి, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పి.హరి ప్రకాశ్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులకు స్టడీమేరీయల్స్, నిఘంటువులను విసి రాజు అందించారు.

# వీల్‌థాన్ - వాక్‌థాన్

## (ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ)

**గ్లోబల్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో వీల్‌థాన్ - వాక్‌థాన్ నినాదంతో మారుమ్రోగిన ఆర్.కె. బీచ్**

**భారీగా తరలి వచ్చిన వికలాంగులు**



ర్యాలీని ప్రారంభిస్తున్న నాగార్జున యూనివర్శిటీ విశ్రాంత ఉప కులపతి ఆచార్య బాల మోహన్‌దాస్



ర్యాలీని పురస్కరించుకొని ప్రసంగిస్తున్న గ్లోబల్ ఎయిడ్ అధ్యక్షులు శ్రీమతి సాయిపద్మ ఆనంద్

**ఆర్.కె.బీచ్ :** ప్రతీ మనిషి అరవై ఏళ్లు పైబడితే శరీరంలో సత్తువ తగ్గుతుందని, అప్పుడు వారు మరొకరిపై ఆధార పడాల్సిందే అని నాగార్జున యూనివర్శిటీ విశ్రాంత ఉప కులపతి ఆచార్య బాల మోహన్‌దాస్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని గ్లోబల్ ఎయిడ్ సంస్థ వికలాంగులతో భారీ ర్యాలీ నిర్వహించింది. ఆర్‌కెబీచ్ కాళీమాత ఆలయం వద్ద 'వీల్‌థాన్ అండ్ వాక్‌థాన్' పేరుతో చేపట్టిన ఈ ర్యాలీకి సాయి పద్మ అధ్యక్షత వహించారు. ఆచార్య బాల మోహన్ దాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ మారుతున్నా వికలాంగులు సమస్యలు తీరటం లేదన్నారు. వీరి కోసం కేటాయిస్తున్న నిధులు సద్వినియోగం అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వికలాంగులకు సమాన హక్కుల విషయంలో అమెరికా ఎంతో ముందంజలో ఉందన్నారు. గ్లోబల్ ఎయిడ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సాయి పద్మ మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వికలాంగులు సంక్షేమానికి ప్రభుత్వం చేయాల్సింది ఎంతో ఉందన్నారు. అవయవాలు బాగున్న వారు ఎక్కడికైనా వెళ్లగలరన్నారు. వికలాంగులు తమ పనులు స్వయంగా చేసుకోలేరన్నారు. ముఖ్యంగా బయటకు వెళ్తే అందరికీ అత్యవసరమైన మల, మూత్ర విసర్జనకు వికలాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన సులభ్ కాంప్లెక్సులు లేవన్నారు. వికలాంగ విద్యార్థులు స్కూళ్లకు, కాలేజీల లోపలకు వెళ్లేందుకు, మిగతావారు ప్రభుత్వ కార్యాలయాలకు ఏదైనా పనిమీద వెళ్లాలన్న ఎంతో వ్యయప్రయాసలకు గురికావాల్సి వస్తోందన్నారు. అలాగే షాపింగ్, సినిమా థియేటర్, పార్కులకు వెళ్లేందుకు వారు నానా అవస్థలు పడుతున్నారన్నారు. వీరికోసం ప్రభుత్వం, అధికారులు సరియైన వసతులు కల్పించాలన్నారు. గ్లోబల్ ఎయిడ్ వ్యవస్థాపక కార్యదర్శి ప్రజ్ఞానంద్ మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛను వారి మందులకు చాలటం లేదన్నారు. వారికి ఉపాధి అవకాశాలు పెంచుతూ ఆదాయ వనరులు సరిపడేంత అందించాలన్నారు. మిణుగురులు చిత్ర దర్శకుడు అయోధ్యకుమార్ మాట్లాడుతూ అంధుల సమస్యలు దృష్టిలో ఉంచుకుని తాను ఈ చిత్రం తీశామన్నారు. వికలాంగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రారంభమైన ర్యాలీ ఆర్‌కెబీచ్ నుండి వైఎంసిఎ మీదుగా పార్కు హెటల్ ఎదురుగా ఉన్న అల్లూరి సీతారామ రాజు సర్కిల్ వద్దకు కొనసాగించారు. ర్యాలీ ఆద్యంతం తమకు న్యాయం చేయాలి, ఉపాది అవకాశాలు పెంచాలని నినాదాలు చేసారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో వికలాంగులు వీల్‌ఛైర్లు, ట్రైసైకిల్స్, కార్లు పై ర్యాలీలో పాల్గొన్నారు. ముగింపు సందేశంలో సాయిపద్మ మాట్లాడుతూ వికలాంగులకు చేయూత నివ్వడానికి గ్లోబల్ ఎయిడ్ టైమ్స్ మాస పత్రికను ప్రారంభింస్తున్నామని, వికలాంగుల సమస్యలను పత్రిక ద్వారా అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తామని అలాగే వారు సాధించిన విజయలను, స్ఫూర్తిలను పత్రికలో ప్రచరిస్తామని, ఈ పత్రిక వికలాంగులకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటుందన్నారు.



ర్యాలీని వీల్‌థాన్ - వాక్‌థాన్ నినాదం చేస్తున్న వికలాంగులు

## వెర్షన్లు

### అందరూ ఆలోచించాలి



మా సమస్యలు అందరూ ఆలోచించాలి. సామాన్యులకు వారి పరిస్థితులు బట్టి సమస్యలు వస్తాయి. కాని మేము జీవితమంతా సమస్యలతోనే సతమత మౌతాం. మేము పడే బాదలు పట్ల అందరూ జాలి చూపే వారే తప్ప తగిన వసతులు కల్పించే వారు తక్కువ. ప్రభుత్వం, నాయకులు, అధికారులు ఆలోచించాలి.

**– పి. జోగారావు, ఆరిలోవ.**

### ఉపాధి అవకాశాలు కల్పించాలి



వికలాంగులు ఉపాధి అవకాశాలు లేక ఆర్థికంగా సతమతమౌ తున్నారు. మా మందులకు డబ్బులు చాలటం లేదు. ఎవరూ పని ఇవ్వటం లేదు. చాలా మంది చదువుకుని నిరుద్యోగులుగానే ఉన్నారు. ప్రతీ కంపెనీలో ఇద్దరు వికలాంగులకు ఉపాధి అవకాశం కల్పించాలి. ప్రభుత్వ సంస్థలో కూడా ఖాళీ పోస్టులు వికలాంగులకు భర్తీ చేయాలి.

**ధన్‌రాజ్, ఫిజికల్లి ఛాలెంజ్‌డ్ పీపుల్స్ అసోసియేషన్ ప్రతినిధి.**

### రోడ్డుపై పార్కింగ్‌కు ఇబ్బంది



రోడ్డుపై మా వాహనాలు పార్కింగ్ చేసేందుకు ఎవరూ సహకరించట్లేదు. దూరంగా పార్కింగ్ చేసి రమ్మంటు న్నారు. దాని వల్ల మేము అనుకున్న ప్రదేశానికి వెళ్లేందుకు చాలా కష్ట పడాల్సి వస్తోంది. మా వాహనాలు పార్కింగ్‌కు ప్రత్యేక సదుపాయాలు కల్పించండి.

**పవన్‌కుమార్, మద్రిపాలెం.**

### ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి



మా వికలాంగులకోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి. సినిమా థియేటర్లు, ఆసుపత్రులు, షాపింగ్‌లు, దేవాల యాల్లో ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలి. వీల్ ఛైర్లతో పాటు ట్రైనింగ్ తీసుకున్న హెల్పర్లను ఉంచాలి.

**నాయుడు, తాటిచెట్లపాలెం.**

### రాయితీలో వాహనాలు అందించాలి



మా వికలాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలతో కూడిన వాహనాలు రాయితీలో ప్రభుత్వం అందించాలి.

**ఎసుబాబు, పెద్దవాల్తేరు**



సంయుక్త రాష్ట్రాలు ఈ ఏడాది సుస్థిరాభివృద్ధి కొరకు సాంకేతిక పరిజ్ఞానం ఇచ్చే హామి అంశాన్ని ఎంచుకుంది. దీని ప్రకారంలో భారతదేశం లో వికలాంగులకు కావాల్సిన అన్ని రకాల వసతులు, సౌకర్యాలు అందుబాటులోకి తెస్తే హామి నెరవేర్చినట్లు అవుతుంది. దేశాభివృద్ధిలో వికలాంగులను భాగస్వాములను చేసినట్లు అవుతుంది. సాంకేతికంగా మనం అభివృద్ధి చేస్తున్న పరికరాలు, వాహనాలు అందుబాటులోకి తేవడం వల్ల వీరి జీవన విధానంలో కావాల్సిన మార్పులు చోటు చేసుకుంటాయి. భూకంపాలు, హుదూద్ వంటి తుఫాన్‌లు, ఇతర పకృతి విపత్తుల సమయంలో వికలాంగులు సులువుగా తమ ప్రాణాలు వారే కాపాడుకునేలా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. వీరికి ఉద్యోగ ఉపాధి మెరుగయ్యే చర్యలు చేపడితే సంయుక్త రాష్ట్రాల తీర్మానానికి భారత దేశం నెరవేర్చినట్లు అవుతుంది.

**– ప్రజ్ఞానంద్, గ్లోబల్ ఎయిడ్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి**

# ఉపాధి అవకాశాలకై ప్రత్యేక నోటిఫికేషన్... కలెక్టర్ యువరాజ్









(మొదటి పేజీ తరువాయి)

వృద్ధుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ మనలో చాలా మంది ఏదో ఒక లోపంతో బాధపడుతుంటారన్నారు. వికలాంగుల్లో శారీరకంగా, మానసికంగా లోపాలున్నా వారిలో ఎంతో మంచి దృఢత్వం, నైపుణ్యం కలిగి ఉంటారన్నారు. సమాజంలో వీరికి సముచిత స్థానం కలిగేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి విశేష కృషి చేస్తోందన్నారు. వికలాంగుల పింఛను రూ.500 నుండి రూ.1500కు పెంచడం జరిగిందన్నారు. అనంతరం వీరు రూపొందించిన వస్తువులు చూసి కొనియాడారు. ఈ సందర్భంగా వికలాంగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహమూర్తి, ఎన్.టి.పి.సి. జోనల్ మేనేజర్ ఎ.కె.సమంత్, మెప్మా పి.డి పాండురంగారావు, డి.ఆర్.డి.ఎ., పి.డి సత్యసాయి శ్రీనివాస్, జిల్లాలో వికలాంగుల సంక్షేమానికి తోడ్పడుతున్న స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఇదే రోజు వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎ.యు. గ్రౌండ్స్‌లో నిర్వహించిన పోటీలను కలెక్టర్ యువరాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎ.యు. వి.సి. జి.ఎస్.ఎన్. రాజు, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణబాబు పలువులు అధికారులు పాల్గొన్నారు. క్యారమ్స్, రన్నింగ్, త్రోబాల్, క్రికెట్, షాట్ పుట్ తదితర ఆటల పోటీలు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థిని, విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందించారు.















## జిల్లా స్థాయి వికలాంగుల పోటీలు

**ఎమ్.వి.పి.కాలని :** ఆ పోటీలు చూస్తున్న వీక్షకులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. తాము చూస్తున్నది నిజమేనా అని కాసింత తడబాటు మాటల్లో చెప్పలేని ఆనందం. అదే జిల్లా స్థాయి వికలాంగుల ఆటల పోటీలు. ఈ పోటీల్లో పాల్గొన్నది వికలాంగులే అయినా ఆ సమయంలో వారు తమ లోపాన్ని మరిచిపోయారు. ఎంతో ఉత్సాహంగా సాధారణ వ్యక్తులకు తాము ఏమాత్రం తీసిపోమని నిరూపించారు. వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని ఫిజికల్లీ ఛాలెంజ్‌డ్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం (11-11-2014)న జిల్లా స్థాయి వికలాంగుల ఆటలపోటీలు నిర్వహించారు. ఎంవిపి కాలనీ సెక్టార్-6లో ఉన్న ఏబీసి గ్రౌండ్‌లో ఈ పోటీలు జరిగాయి. ఇందులో వికలాంగులకు రన్నింగ్, వీల్‌ఛైర్ పోటీలు, షార్ట్‌పుట్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ తమ దైన శైలిలో వారిలో ఉన్న ప్రతిభను కనబరిచారు. ఎంతో ఆహ్లాదంగా గడిపారు. ఆడుతూ పాడుతూ తుళ్లుతూ కేరింతలతో గడిపారు.

తమలో లోపాలను సైతం మైమరిచి చూసిన వారు ఔరా అన్న రీతిలో ఈ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలకు ప్రభుత్వ వికలాంగుల సంక్షేమ శాఖ ఎ.డి. నర్సింహులు, ఏయూ ఫిజికల్ డైరక్టర్ శ్యామ్‌బాబు, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి ప్రసాదరావు, ఫిజికల్లీ ఛాలెంజ్‌డ్ పీపుల్స్ అసోసియేషన్ ప్రతినిధి ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో లెబెన్స్ సెల్ఫె, హిడెన్ స్ప్రౌట్స్, హెలెన్ కిల్లర్, ఓంకార్ లైన్స్ తో పాటు పలు స్వచ్ఛంద సంస్థల్లో ఆశ్రయం పొందుతున్న చిన్నారులు పాల్గొన్నారు. వీరందరికీ నిర్వాహకులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం పండ్ల రసాలు అందించారు. పోటీలు అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు.









ఆటల పోటీల్లో పాల్గొన్న వికలాంగుల విద్యార్థినీ, విద్యార్థులు

## వికలాంగుల పింఛనులో వివక్ష వద్దు

**ఎమ్.వి.పి.కాలని :** ప్రభుత్వం వికలాంగులందరికీ పింఛను సమానంగా ఇవ్వాలని ఏయూ విద్యార్థి సంఘ నాయకుడు సమయం హేమంత్ కుమార్ డిమాండ్ చేశారు. సీతమ్మధారలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట వికలాంగులు నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న హేమంత్ కుమార్ మాట్లాడుతూ సమస్యలు వివరించారు. వికలాంగులకు పర్సంటేజీ ప్రకారం ఫించను విధానం



మార్చాలన్నారు. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను వికలాంగులకు కేటాయించాలన్నారు. వికలాంగులను ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి తగిన వనరులు సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.రాజబాబు, బి.హరి, సుజాత, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యంగా గ్లోబల్ ఎయిడ్

**ఛీఫ్ బ్యూరో :** సమాజంలో కోట్ల మంది జనాబా ఉన్నారు. ధనికుల కంటే నిరుపేదలే అధికం. సహాయం చేసే వారి కంటే సాయం కోసం చేయి చాచే వారే ఎక్కువ. అందుకే ఎందరో మానవ దృక్పదంతో స్వచ్ఛంద సేవా సంస్థలు నెలకొల్పుతూ సహయ కార్యక్రమాలు చేస్తున్నారు. ఇదే లక్ష్యంతో 'గ్లోబల్ ఎయిడ్' సేవా సంస్థ నెలకొల్పబడింది. సాయి పద్మ, ప్రజ్ఞానంద్ మరికొంత మంది స్నేహితులతో కలిసి ఈ సంస్థను నెలకొల్పి నిరుపేదలకు, వికలాంగులకు తిండి, బట్ట, విద్య, పరికరాలు , సహాయ సహకారాలు అందిస్తున్నారు. వికలాంగుల హక్కులు, సమాజంలో వారికి సముచిత స్థానం కోసం ఈ సంస్థ ప్రధానంగా కృషి చేస్తోంది.

ఈ సంస్థ గురించి చెప్పే ముందు **సాయిపద్మ** గురించి ముందు తెలుసుకోవాలి. ఆమె చిన్నప్పుడే పోలియోకు గురై వీల్ ఛైర్‌కు పరిమితమయ్యారు. సుమారు పద్దెనిమిది వరకు మేజర్ మైనర్ ఆపరేషన్లు అయ్యాయి. అయినా ఆమె ఎటువంటి నిరుత్సాహానికి గురికాలేదు. సాదారణ వ్యక్తులకు ఆమె ఏమాత్రం తీసిపోనని మొక్క వోని దీక్షతో ముందుకు కదిలారు. గ్లోబల్ ఎయిడ్ అనే సేవా సంస్థను నెలకొల్పి నిరుపేదలకు సేవ చేస్తున్నారు. ముఖ్యంగా వికలాంగుల కష్టాలు స్వతహాగా తెలిసిన సాయి పద్మ ఆ లక్ష్యంతో తమ సంస్థ ద్వారా వికలాంగులకు వీల్ ఛైర్‌లు, ఇతర పరికరాలు పంపిణీ చేస్తున్నారు. నిరుపేద విద్యార్థులకు చదువు అందిస్తున్నారు.



**శ్రీమతి సాయిపద్మ**
గ్లోబల్ ఎయిడ్ సంస్థ ఛైర్మన్

# మావూరి ఔదార్యం



ఇటీవల వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్వర్యంలో విలేకరల ఆహ్లాదం కోసం వినోద కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సి.ఎం.ఆర్. & ఎమ్.వి.ఆర్. సంస్థల అధినేత మావూరి వెంకటరమణ గ్లోబల్ ఎయిడ్ సంస్థకు రూ. 1 లక్ష చెక్కును విరాళంగా అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

# గ్లోబల్ ఎయిడ్ విశిష్టత



గ్లోబల్ ఎయిడ్ సంస్థ ముఖ్యంగా వికలాంగుల సంక్షేమం లక్ష్యంగా 2008లో స్థాపించబడింది. దీని రిజిస్ట్రేషన్ నెం.645/2008. విశాఖ పట్టణం, విజయనగరం, శ్రీకాకుళం కార్య క్షేత్రాలుగా సంస్థ కార్య కలాపాలు కొనసాగి స్తోంది. ముఖ్యంగా వికలాంగుల సంక్షేమం కోసం పనిచేస్తోంది. వికలాంగుల్లో మానసిక ధైర్యం నింపుతూ వారికి విద్య, వైద్యం, పరికరాలు, మందులు, ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. జీవితాల్లో భరోసా పెంచుతోంది. హక్కులు కాపాడుతూ వారికి ప్రభుత్వం కేటాయించే నిధులు సద్వినియోగం అయ్యేలా కృషి చేస్తామని సాయిపద్మ అంటున్నారు.

**ఈ సంస్థ లక్ష్యం...**

- **వికలాంగుల్లో గమనశీలత (మొబిలిటీ)**
- **సులభతరమైన సౌకర్యాలు (ఎక్సెస్‌బులిటీ)**
- **ఉపాధి అవకాశాలు (ఎంప్లాయ్‌బులిటీ)**
- **సుస్థిర అభివృద్ధి (సస్టైనబిలిటీ)**



# నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు

నిరుపేద అనాథ పిల్లల విద్య కోసం హాస్టల్ వసతి కల్పించి ఐదు గిరిజన ప్రాంతాలకు చెందిన 350 మంది విద్యార్థులకు చదువును అందిస్తున్నారు. అలాగే నిత్యం రెండొందల మందికి భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. వీటితో పాటు....

(1) అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి కౌన్సిలింగ్ అందిస్తూ, ఉద్యోగ అవకాశాలు కల్పించడం (2) ఈ సంస్థను సంప్రదించే వారికి ఫిజియోథెరపి సౌకర్యం ఏర్పాటు చేయడం (3) వికలాంగులకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పిస్తూ అత్యవసర సమయాల్లో వారి ఆరోగ్య చికిత్సకు సహకరించడం.

**ఇ-బిలిటీ పథకం :** (ఎ) కౌన్సెలింగ్, మానసిక సామాజిక మద్దతుతో కార్పొరేటు ప్రపంచంలో సన్నిహిత సంబంధాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం. (బి) గృహ జీవనాధార కార్యక్రమాల్లో భాగంగా పది మంది మహిళలుచే సోఫా కుషన్స్, జ్యూట్ బ్యాగులు, సాండ్ చిత్రాలు, కలశాలు, ప్రమిదలపై రంగులు అద్దటం వంటివి చేయిస్తున్నారు.

**వాలంటీర్స్ వెంచురా :** ఇందులో వృద్ధులకు, వికలాంగులకు సహాయపడగలిగేలా విద్యార్థులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం. వికలాంగ విద్యార్థికి నేరుగా సాయమందేలా స్పాన్సర్లకు వివరాలందించడం. ఇదే కోవలో ఎన్‌జీవోలతో లయిన్స్ కుటుంబ సంక్షేమ ప్రణాళిక విభాగంతో పలువురు చిన్నారులకు సేవలందిస్తున్నారు.

(ఎ) వాణిజ్య, విద్యా కేంద్రాల్లో సునాయాసంగా చేరగలిగేలా సలహాలు, సేవలు అందించడం. (బి) వికలాంగులైన మహిళలు తయారు చేసిన వస్తువులు, ఉత్పత్తులు మార్కెటింగ్ చేసి ఆర్థిక తోడ్పాటు నివ్వడం. (సి) సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా వికలాంగ కళాకారుల ప్రతిభ ప్రోత్సహించడం



# గ్లోబల్ ఎయిడ్ టైమ్స్ మాస పత్రిక



ఇపుడు గ్లోబల్ ఎయిడ్ సంస్థ ద్వారా **'గ్లోబల్ ఎయిడ్ టైమ్స్'** పేపరు ప్రారంభిస్తున్నాము. సమాజంలో ప్రతీ ఒక్కరికీ రోజు వారి వార్తలకు, విద్యార్థులకు, భక్తులకు, చిన్నారులకు చాలా పేపర్లు అందుబాటులో ఉన్నాయి. విశిష్ట వ్యక్తుల కోసం ప్రత్యేకంగా **"గ్లోబల్ ఎయిడ్ టైమ్స్"** పేపరు సేవలు అందిస్తుంది. విశిష్ట వ్యక్తుల సమాచారం, వారి ఫోన్ నెంబర్లు, అడ్రసులు ఉంటాయి. వారికి ఉద్యోగ దిక్సూచిగా ఉంటుంది. విద్య, వైద్య, ఆరోగ్య, ఉపాధి, ఆర్థికంగా తోడ్పడటం. వీరికి ఆశ్రయం కల్పిస్తున్న సేవా సంస్థలు చిరునామాలు, అడ్రసులు ప్రచురిస్తాము. వాతావరణ పరిస్థితుల బట్టి విశిష్ట వ్యక్తులకు వైద్యుల సలహాలు, సూచనలు అందిస్తాం. ఇది నెలవారీ పత్రిక అయినా విశిష్ట వ్యక్తులకు సమగ్ర సమాచారం ఉంటుంది.

**సాయిపద్మ... గ్లోబల్ ఎయిడ్ వ్యవస్థాపకురాలు**

సామాజిక, రాజకీయ, విద్య, వైద్య, ఉపాధి తదితర అంశాలపై పూర్తి సమాచారం ఉంటుంది. విశిష్ట వ్యక్తులకు జీవితంలో భరోసా నింపే విధంగా ఈ పత్రిక కథనాలు ఉంటాయి. ప్రతి నెల మా పత్రికలో వైద్యంపై డాక్టరు సూచనలు, విశిష్ట వ్యక్తులు సాధించిన విజయాలపై ఇంటర్వ్యూలు ఉంటాయి. ఈ పత్రికలో ఇద్దరు ముగ్గురు వ్యక్తులు మినహా రిపోర్టర్లు, ఎడిటోరియల్ డిపార్ట్‌మెంట్, సర్కులేషన్ చేసేవారందరూ విశిష్ట వ్యక్తులే. వారికి ఉపాధి ఇవ్వలనేదే ఈ పత్రిక ఉద్దేశ్యం.

**ప్రజ్ఞానంద్... గ్లోబల్ ఎయిడ్ వ్యవస్థాపకుడు**